పంజాగుట్టలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి నివాళులర్పించిన సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, ఇతర నాయకులు

వైఎస్ స్ఫూర్తిని కొనసాగిస్తాం

- సంక్షేమం అంటే గుర్తొచ్చేది ఆయనే
- వైఎస్ అభిమానులంతా కాంగ్రెస్‌లోకి రావాలి
- పార్టీ కోసం పని చేసిన వారికే కార్పొరేషన్ పదవులు
- వైఎస్సార్ జయంతి సభలో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, జూలై 8(నమస్తే తెలంగాణ): ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్సాఆర్ చేసిన అభివృద్ధి ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతున్నదని, సంక్షేమంలో ఆయన వారసత్వాన్ని కొనసాగిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా సోమవారం గాంధీభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతో కలిసి పాల్గొన్నారు. సాయంత్రం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ (ఏపీసీసీ) ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన వైఎస్సార్ 75వ జయంతి కార్యక్రమంలోనూ రేవంత్‌రెడ్డితో పాటు మంత్రులు పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో సంక్షేమం పేరు చెబితే మొదట గుర్తొచ్చేది వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని అన్నారు. తెలంగాణలో అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలకు నాడు ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలే స్ఫూర్తి అని తెలిపారు. రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిని చేయడమే వైఎస్సాఆర్ లక్ష్యమని, ఆ కలలను పార్టీ కార్యకర్తలు నిజం చేయాలని పిలుపునిచ్చారు. రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు కూడా నాడు వైఎస్ పాదయాత్రనే స్ఫూర్తి అని తెలిపారు. నాడు పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలకు వైఎస్ ఎలాంటి ప్రాధాన్యం ఇచ్చేవారో ఇప్పుడు కూడా అదే విధమైన ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ఎలాంటి పైరవీలు చేయని వారికి, పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారికి, త్యాగం చేసిన వారికి పదవులు ఇస్తున్నట్టు తెలిపారు. గతంలో పార్టీని వీడిన వైఎస్సాఆర్ అభిమానులంతా పార్టీలోకి తిరిగి రావాలని పిలుపునిచ్చారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. వైఎస్సాఆర్ ఆలోచనలకు అనుగుణంగా పని చేస్తామని తెలిపారు. నాడు వైఎస్సాఆర్ తక్కువ సమయంలోనే గొప్ప గొప్ప సంక్షేమ పథకాలు అందించి ప్రజల గుండెల్లో చివరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. రాబోయే రెండు దశాబ్దాలు తెలంగాణలో కాంగ్రెస్‌దే అధికారమని పేర్కొన్నారు. వైఎస్సార్ అభిమానులంతా కాంగ్రెస్‌లో చేరాలని పిలుపునిచ్చారు.

2029లో ఏపీ సీఎంగా షర్మిల

2029లో దేశ ప్రధానిగా రాహుల్ గాంధీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ షర్మిల ఎన్నికవుతారని రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. కడప ఎంపీ సీటుకు ఉప ఎన్నిక వస్తే వైఎస్ షర్మిలను గెలిపించే బాధ్యత తీసుకుంటామని, కడపలో ప్రచారం చేస్తానని వెల్లడించారు. ఏపీలో బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నదని, బీజేపీ అంటే బాబు, జగన్, పవన్‌కల్యాణ్ అని కొత్త అర్థం చెప్పారు. వైఎస్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో శాసనమండలిలో తాను మాట్లాడినప్పుడు ప్రోత్సహించారని గుర్తు చేసుకున్నారు. ప్రతిపక్ష సభ్యుల పట్ల ఎంతో ఉదారంగా ఉండే వారని చెప్పారు.

'కురియన్' గురి ఎవరిపై?

> మొదటిపేజీ తరువాయి...

మంత్రిపదవులు, నామినేటెడ్ పోస్టులు ఆశిస్తున్న వారితో కమిటీ స్వయంగా మాట్లాడనుంది. అయితే ఈ కమిటీ అధిష్ఠానానికి ఏమి నివేదిక ఇస్తుందో?, అందులో తమ గురించి ఏమి రాస్తుందోనన్న భయం ఇప్పుడు పార్టీలో నేతలను పట్టుకుంది. ఈ నివేదిక ఆధారంగానే కొత్త పీసీసీ అధ్యక్షుడి నియామకం, మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పోస్టుల్లో ప్రాధాన్యం ఇస్తామని అధిష్ఠానం తాజాగా సంకేతాలు ఇచ్చింది. ఈ నివేదికపైనే తమ రాజకీయ భవిష్యత్తు ముడిపడి ఉందని భావిస్తున్న నేతలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. వారితో పాటు ప్రస్తుత మంత్రులకు కూడా తమ శాఖలు ఉంటాయో, ఊడుతాయోనన్న భయం పట్టుకుంది. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణలో కొందరి శాఖలు కూడా మారనున్నట్టు సీడబ్ల్యూసీ సభ్యుడు, మంత్రి దామోదర రాజనరసింహ వెల్లడించిన విషయం తెలిసిందే.

4 నియోజకవర్గాలలోనే అధ్యయనం

తెలంగాణలోని 17 ఎంపీ సీట్లలో14 స్థానాలు గెలిచి తీరాల్సిందేనని అధిష్ఠానం పీసీసీ నాయకత్వానికి టార్గెట్ విధించింది. కనీసం 12 సీట్లయినా కచ్చితంగా గెలుస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అధికార పార్టీ తమదే గనుక డబుల్ డిజిట్ పక్కా అని అధిష్ఠానం ఆశించింది. కానీ, 8 సీట్లు మాత్రమే గెలుచుకోవడం అందరినీ దిగ్భ్రాంతికి గురి చేసింది. ప్రస్తుతం గెలిచిన 8 సీట్లతో పాటు సీఎం రేవంత్‌రెడ్డి సొంత జిల్లా మహబూబ్‌నగర్, ఆయన సిట్టింగ్ సీటు మల్కాజిగిరి, సికింద్రాబాద్, ఆదిలాబాద్ స్థానాలు కాంగ్రెస్ కచ్చితంగా గెలుచుకుంటుందని సునీల్ కనుగోలు చేసిన సర్వేలో కూడా తేలినట్టు సమాచారం. ఈ నాలుగు సీట్లలో పార్టీ ఎందుకు ఓటమి పాలైంది? తప్పిదం ఎక్కడ జరిగింది? ఇందుకు బాధ్యులు ఎవరు? అనే అంశంపైనే కురియన్ కమిటీ ప్రధానంగా దృష్టి కేంద్రీకరించనున్నట్టు సమాచారం.

రేవంత్ తప్పిదమే అంటున్న మంత్రులు

పీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్‌రెడ్డి ఏకపక్ష నిర్ణయాల వల్లనే ఆశించిన మేరకు ఎంపీ సీట్లు గెలుచుకోలేదని మంత్రులు, ఇతర ముఖ్య నేతలు అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లినట్టు సమాచారం. అభ్యర్థుల ఎంపిక సరిగ్గా జరుగలేదని, పార్టీ నేతలను పక్కన పెట్టి ఎన్నికల ముందు చేరిన వలస నేతలకు టికెట్లు ఇవ్వడం, గెలిచే అవకాశాలను, సామాజిక సమీకరణలను పరిగణనలోకి తీసుకోకుండా ఒకచోట గెలిచే అవకాశం ఉంటే మరొక చోట నుంచి బరిలోకి దింపడం వంటి కారణాలే ఆశించిన ఫలితాలు రాకపోవడానికి కారణమన్నది వీరి వాదన.

మరోవైపు చేవెళ్లలో బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి వంటివారు తమ గెలుపునకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డే సహకరించారంటూ సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం కూడా అధిష్ఠానం దృష్టికి వెళ్లింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి తన తండ్రి అనేక విషయాల్లో సహాయపడ్డారని, ప్రతిఫలంగానే ఆయనపై డమ్మీ అభ్యర్థిని నిలబెట్టారని కొండా విశ్వేశ్వర్‌రెడ్డి కొడుకు మీడియా ముఖంగా చెప్పిన విషయం తెల్సిందే. సికింద్రాబాద్, మల్కాజ్‌గిరిలలో కూడా బీజేపీ గెలిచేందుకు కాంగ్రెస్ పార్టీలోని కొందరు నేతలు సహకరించారన్న ఆరోపణలు వచ్చాయి, పీజే కురియన్ కమిటీ వీటన్నింటిపై కూలంకశంగా సమాచారాన్ని సేకరించి పార్టీ అధిష్ఠానం వద్ద పెట్టనున్నట్టు తెల్సింది.

సీరియస్‌గా తీసుకుంటుందని అనుకోలేదు

పార్లమెంట్ ఎన్నికల ఫలితాలను కాంగ్రెస్ అధిష్ఠానం ఇంత సీరియస్‌గా తీసుకుంటుందని అసలు ఊహించలేదని మంత్రి ఒకరు వ్యాఖ్యానించారు. అభ్యర్థుల ఎంపిక నుంచి పార్టీ ప్రచారం దాకా అన్నింటినీ పీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్‌రెడ్డి భుజాన వేసుకోవడంతో తమకు అప్పగించిన పనికే పరిమితం అయినట్టు మరొక మంత్రి చెప్పుకొచ్చారు. కానీ ఇప్పుడేమో పార్లమెంట్ ఎన్నికల ఫలితాలకు ఇన్‌చార్జిలుగా వ్యవహరించిన మంత్రులదే బాధ్యత అంటే ఎలా అని వారు ప్రశ్నిస్తున్నారు. తమ అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకోకుండా అడ్డగోలు నిర్ణయాలు తీసుకొని పార్టీ అభ్యర్థుల ఓటమికి ఇన్‌చార్జీలు బాధ్యత వహించాలనడం ఎంతవరకు సమంజసమని మంత్రులు వాపోతున్నట్టు పార్టీ వర్గాల సమాచారం.

స్కిల్ వర్సిటీపై 15 రోజుల్లో ప్రతిపాదనలు

- అనుభవం ఉన్న కన్సల్టెంట్‌ను నియమించుకోండి
- అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు

హైదరాబాద్, జూలై 8 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. సోమవారం ఆయన గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీలో స్కిల్ డెవలప్‌మెంట్‌పై సమావేశమయ్యారు. ఈ నెల 23 లోపే అవసరమైన ప్రతిపాదనలతో నివేదిక సమర్పించాలని ఆదేశించారు. అవసరమైన ప్రతిపాదనలు, ప్రాజెక్టు రిపోర్టులన్నీ తయారు చేసేందుకు ఆ రంగంలో నిపుణులైన ఒక కన్సల్టెంట్‌ను నియమించుకోవాలని సూచించారు. యూనివర్సిటీ వ్యవహారాలకు పరిశ్రమలశాఖ నోడల్ డిపార్టుమెంట్‌గా వ్యవహరిస్తుందని అన్నారు. ఐఎస్‌బీ తరహాలో ఒక బోర్డును ఏర్పాటు చేయాల్సి ఉంటుందని చర్చ జరగగా.. హాజరైన ప్రతినిధులందరినీ తాత్కాలిక బోర్డుగా భావించాలని సీఎం నిర్ణయం తీసుకున్నారు. ఏమేం కోర్సులుండాలి? ఎలాంటి పాఠ్యాంశాలు ఉండాలి? పరిశ్రమల అవసరాలు తెలుసుకొని వాటికి అనుగుణంగా యువతకు ఉద్యోగ అవకాశాలు ఉండేందుకు ఏయే నైపుణ్యాలపై కోర్సులు నిర్వహించాలనేది అధ్యయనం చేయాలని సూచించారు. అధునాతన పరిజ్ఞానం అందించేలా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలనేది ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు. ఆర్థికపరమైన అంశాలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కరిక్యులమ్, కోర్సులకు సంబంధించి ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో చర్చించాలని వెల్లడించారు. 5 రోజులకోసారి సమావేశం కావాలని దిశానిర్దేశం చేశారు. వర్సిటీని ప్రభుత్వమే ఏర్పాటు చేయాలా? పీపీపీ పద్ధతి పాటించాలా? అనేది కూడా పరిశీలించాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఐటీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేశ్‌రంజన్, విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్‌రెడ్డి, ఇన్వెస్ట్‌మెంట్స్ ప్రమోషన్ స్పెషల్ సెక్రటరీ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎన్కీ డైరెక్టర్ రామేశ్వర్‌రావు, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ చైర్మన్ సతీశ్‌రెడ్డి, భారత్ బయోటెక్ హరిప్రసాద్, క్రెడాయ్ ప్రెసిడెంట్ శేఖర్‌రెడ్డి, ఐ ల్యాబ్స్ శ్రీనిరాజు పాల్గొన్నారు.

జలసౌధలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌ను కలిసిన ఏఈఈ అసోసియేషన్ ప్రతినిధులు

ఇరిగేషన్‌లోనూ జనరల్ బదిలీలు చేపట్టాలి

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ఏఈఈ సంఘాల వినతి

హైదరాబాద్, జూలై 8 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర సాగునీటిపారుదల శాఖలో జనరల్ బదిలీలను చేపట్టాలని జలసౌధకు వచ్చిన మంత్రి ఉత్తమ్‌ను ఏఈఈ అసోసియేషన్ ప్రతినిధులు సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఈఎన్సీ అనిల్‌కుమార్‌ను కలిసి ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో సాధారణ బదిలీలు లేకపోవడంతో ఒకే యూనిట్‌లో 12ఏళ్లకు పైగా పనిచేయాల్సిన దుస్థితి ఏర్పడిందని వెల్లడించారు. దీనిపై మంత్రి ఉత్తమ్‌కుమార్ సానుకూలంగా స్పందించారు. వెంటనే ఈఎన్సీకి ఫోన్ చేసి సాధారణ బదిలీల జీవోను అమలు చేయాలని ఆదేశించారు.

16లోగా అఫిడవిట్లు దాఖలు చేయండి

- పంప్‌హౌస్‌ల ఇంజినీర్లకు జస్టిస్ ఘోష్ ఆదేశం
- ప్రాజెక్టుపై కొనసాగుతున్న కమిషన్ విచారణ
- కమిషన్‌కు కాగ్, నిపుణుల కమిటీ నివేదికలు

హైదరాబాద్, జూలై 8 (నమస్తే తెలంగాణ) : కాళేశ్వరం ప్రాజెక్టులోని లక్ష్మి, సరస్వతి, పార్వతి పంప్‌హౌస్‌ల ఇంజినీర్లు 16లోగా అఫిడవిట్లను దాఖలు చేయాలని ప్రాజెక్టు విచారణ కమిషన్ ఆదేశించింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌లపైనే కాకుండా ఆయా పంప్‌హౌస్‌లపైనా విచారణకు కమిషన్ ఇప్పటికే నిర్ణయించింది. కమిషన్ ఆదేశాల మేరకు ఆయా పంప్‌హౌస్‌లకు సంబంధించిన 14మంది ఇంజినీర్లు, నిర్మాణ ఏజెన్సీ నుంచి ఇద్దరు ప్రతినిధులు సోమవారం రోజున కమిషన్ ఎదుట విచారణకు హాజరై తమ అభిప్రాయాలు వెల్లడించారు. ఈ అంశాలన్నింటినీ 16లోగా అఫిడవిట్ రూపంలో దాఖలు చేయాలని ఇంజినీర్లను కమిషన్ ఆదేశించినట్టు తెలిసింది. కాళేశ్వరంపై కాగ్, నిపుణుల కమిటీ రిపోర్టులు కూడా కమిషన్‌కు అందినట్టు సమాచారం. మరోవైపు బరాజ్‌లకు సంబంధించి అఫిడవిట్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సైతం కమిషన్ ఆదేశించినట్టు తెలిసింది. వాటి పరిశీలన తర్వాత పలువురికి నోటీసులివ్వడంతోపాటు, స్టేట్ కాగ్ అధికారులను సైతం విచారణకు పిలవాలని కమిషన్ యోచిస్తున్నది.

గొల్లకుర్మల కోటాలో మంత్రి పదవి ఇవ్వాలి

- ప్రతి మంత్రివర్గంలో మా ప్రాతినిధ్యం
- ఏపీలో ముగ్గురికి అవకాశం: విప్ బీర్ల ఐలయ్య

హైదరాబాద్, జూలై 8(నమస్తే తెలంగాణ): తానూ మంత్రి పదవిని ఆశిస్తున్నట్టు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తన మనసులోని మాటను వెల్లబుచ్చారు. ఇప్పటికే ఈ విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లానని చెప్పారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో సోమవారం మీడియాతో ఆయన చిట్‌చాట్ చేశారు. గొల్లకుర్మలకు ప్రాతినిధ్యం లేకుండా ఏనాడూ మంత్రివర్గం లేదని, కానీ తొలిసారిగా తమ వర్గాన్ని ఈ సారి విస్మరించారని, ఈ కోటాలో తనకు మంత్రిగా అవకాశం కల్పించాలని కోరారు. నల్లగొండ పార్లమెంట్ పరిధిలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి మంత్రి పదవులు ఇచ్చారని, భువనగిరి పరిధిలో ఒక్కరూ లేరని, ఈ కోటాలోనైనా తనకు అవకాశం ఇవ్వాలని అధిష్ఠానాన్ని కోరారు. కాంగ్రెస్‌ను గొల్లకుర్మలు ఆదుకున్నారని, కాంగ్రెస్‌కు పోలైన ఓట్లలో 53% ఓట్లు తమవేనని చెప్పుకొచ్చారు. ఆంధ్రలో గొల్లకుర్మ వర్గానికి చెందిన ముగ్గురికి మంత్రివర్గంలో అవకాశం ఇచ్చారని, తెలంగాణలో ఒక్కరిని కూడా తీసుకోలేదని ఆవేదన వ్యక్తంచేశారు. మంత్రివర్గంలో చోటు కల్పించడంతోపాటు ఒక ఎమ్మెల్సీ, ఒక సలహాదారు పోస్ట్, ఐదు కార్పొరేషన్లు, పీసీసీ చీఫ్ పోస్ట్, పార్టీలో వర్కింగ్ ప్రెసిడెంట్, రెండు సీఎం పీఆర్వో పోస్టులు తమ వర్గానికి ఇవ్వాలని ఐలయ్య డిమాండ్ చేశారు.

'సీఎస్ఆర్' నిధులతో దవాఖానల నిర్వహణ

ఫార్మా కంపెనీలకు మంత్రి దామోదర విజ్ఞప్తి

హైదరాబాద్, జూలై 8 (నమస్తే తెలంగాణ): ఉస్మానియా, గాంధీ దవాఖానల్లో వివిధ సేవలను కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కింద నిర్వహించాలని ఫార్మా కంపెనీలను వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కోరారు. సచివాలయంలో సోమవారం ఆయన 12 ప్రముఖ ఫార్మా కంపెనీల సీఎస్ఆర్ విభాగాధిపతులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉస్మానియా, గాంధీ దవాఖానల పూర్వవైభవానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు, మెరుగైన సేవలు అందించేందుకు సీఎస్ఆర్ నిధులు కేటాయించాలని కోరారు. ప్రాధాన్య రంగాలైన పేషంట్ కేర్, శానిటేషన్, డైట్, బయో – మెడికల్ వేస్టేజ్, శుద్ధిచేసిన తాగునీటి సరఫరా వంటి అంశాల్లో సీఎస్ఆర్ నిధులు అందించాలని కోరారు. రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించటానికి అవసరమైన సిబ్బంది, విద్య, వైద్య రంగాలతోపాటు బాలికల చదువు వంటి అంశాల్లోనూ సహాయం చేయాలని అన్నారు. ఈ వారంలోనే ఉస్మానియా, గాంధీ దవాఖానలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తామని సంస్థ ప్రతినిధులు హామీ ఇచ్చారు. దీంతో అవసరమైన ప్రతిపాదనలను తక్షణమే సమర్పించాలని ఉస్మానియా, గాంధీ దవాఖానల సూపరింటెండెంట్లను మంత్రి ఆదేశించారు. కార్యక్రమంలో డీఎంఈ వాణి, ఉస్మానియా, గాంధీ దవాఖానల సూపరింటెండెంట్లు డాక్టర్ నాగేందర్, డాక్టర్ రాజారావు తదితరులు పాల్గొన్నారు.

బదిలీలు పారదర్శకంగా సాగాలి

వైద్య, ఆరోగ్య శాఖలోని ఉద్యోగుల బదిలీలు పారదర్శకంగా సాగాలని మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు. సోమవారం ఆయన బదిలీలపై వైద్యారోగ్య శాఖలోని విభాగాధిపతులతో సుదీర్ఘంగా చర్చించారు. జీవో నంబర్ 80లో పేర్కొన్న నిబంధనలను తు.చ. తప్పకుండా పాటించాలని ఆదేశించారు.

తెలంగాణలో పాగాకు బాబు ప్లాన్

- విభజన సమస్యల పేరుతో చంద్రబాబు రాజకీయం
- బీజేపీ డైరెక్షన్‌లోనే అడుగులు
- తెలంగాణలోనూ ఏపీ ప్లాన్ అమలు
- రాష్ట్రాన్ని కబ్జా చేసేందుకు యత్నం
- ర్యాలీ, సమావేశాలతో అసలు ఎజెండా బట్టబయలు
- రాష్ట్రంలో బీఆర్ఎస్ బలంగా ఉంది
- కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి

హైదరాబాద్, జూలై 8(నమస్తే తెలంగాణ): విభజన సమస్యల పేరుతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలంగాణలో పాగా వేసేందుకు ప్రయత్నిస్తున్నారని, ఇది రాష్ట్రానికి ఏ మాత్రం మంచిది కాదని కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి ఆందోళన వ్యక్తంచేశారు. సీఎం హోదాలో వచ్చిన చంద్రబాబు రెండు కండ్ల సిద్ధాంతంతో తన మార్క్ రాజకీయం మొదలుపెట్టారని విమర్శించారు. సోమవారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. బీజేపీ చేతిలో చంద్రబాబు పావుగా మారిపోయారని, ఆ పార్టీ డైరెక్షన్‌లోనే అడుగులు వేస్తున్నారని మండిపడ్డారు. విభజన సమస్యల పేరుతో సమావేశాలు, హైదరాబాద్‌లో భారీ ర్యాలీ ఇవన్నీ అందులో భాగమేనని పేర్కొన్నారు. చంద్రబాబును అడ్డుపెట్టుకొని తెలంగాణను కబ్జా చేసేందుకు బీజేపీ ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. బీజేపీ, టీడీపీ కలిసి ఏపీలో అమలుచేసిన పొలిటికల్ గేమ్‌ను తెలంగాణలో మొదలుపెట్టాలని చూస్తున్నారని దుయ్యబట్టారు. దీనిపై కాంగ్రెస్ నాయకత్వం, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ఇంకా బలంగానే ఉన్నదని చెప్పారు. గతంలో చంద్రబాబు హైదరాబాద్ వచ్చి పోయే విషయం ఎవరికీ తెలిసేదికాదని, ఇప్పుడు ర్యాలీలు, సమావేశాల పేరుతో హల్‌చల్ చేస్తున్నారని అన్నారు. పలు అంశాల్లో చంద్రబాబు వ్యాఖ్యలను కేంద్ర మంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ సమర్థించారని, అంటే ఇవన్నీ బీజేపీ లైన్‌లోనే నడుస్తున్నాయని పేర్కొన్నారు. మొన్నటి ఎన్నికల్లో దక్షిణాదిలోని ఏపీ, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో వచ్చిన సీట్లే బీజేపీకి అధికారం తెచ్చి పెట్టాయని, లేకపోతే ఇండియా కూటమి అధికారంలోకి వచ్చేదని, రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి అయ్యేవారని పేర్కొన్నారు.

చంద్రబాబుకు రహస్య అజెండా

- టీడీపీ విస్తరణ మాటే ఉదాహరణ
- బీజేపీ కూడా మునుగుడు ఖాయం
- విజయశాంతి సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్, జూలై 8 (నమస్తే తెలంగాణ): విభజన సమస్యల పరిష్కారం పేరుతో తెలంగాణకు వచ్చిన ఏపీ సీఎం చంద్రబాబుకు రహస్య ఎజెండా ఉన్నదని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ విజయశాంతి విమర్శించారు. చంద్రబాబు పర్యటన నేపథ్యంలో సోమవారం ఆమె ఎక్స్ వేదికగా సంచలన వ్యాఖ్యలు చేశారు. 'ఉభయ తెలుగు రాష్ట్రాల సమస్యల పరిష్కారానికి, తెలుగు రాష్ట్రాల ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఏపీ సీఎం చంద్రబాబు హైదరాబాద్‌కు వచ్చారని అందరూ భావించారు. కానీ, తెలుగు రాష్ట్రాల ప్రజల ప్రయోజనాలకంటే టీడీపీ ప్రయోజనాలే చంద్రబాబుకు రహస్య అజెండాగా ఉన్నాయేమోనన్న అనుమానం కలుగుతున్నది. తెలంగాణలో మళ్లీ టీడీపీ విస్తరిస్తుందని చంద్రబాబు చేసిన ప్రకటనే ఇందుకు ఉదాహరణ' అని విజయశాంతి ట్వీట్ చేశారు. తెలంగాణలో టీడీపీ ఎప్పటికీ బలపడదని స్పష్టంచేశారు. బీజేపీతో కలిసి బలపడేందుకు కుట్రలు చేస్తే టీడీపీతోపాటు బీజేపీ కూడా గల్లంతయ్యే అవకాశం ఉన్నదని హెచ్చరించారు. అలాంటి కుట్రలు జరిగితే తెలంగాణవాదులు, ఉద్యమకారులు పోరాట ప్రస్థానానికి కదలడం నిశ్చయమని పేర్కొన్నారు. పక్కా తెలంగాణ వాదిగా పేరున్న విజయశాంతి అసెంబ్లీ ఎన్నికల ముందు బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆమె.. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశాన్ని ఇలా బాహాటంగా బయటపెట్టడాన్ని తెలంగాణవాదులు స్వాగతిస్తున్నారు.

35 మందికి కార్పొరేషన్ పదవులు

- మార్చిలో జీవో.. ఇప్పుడు బయటికి
- 115 రోజులుగా గుట్టుగా ఉంచిన ప్రభుత్వం



అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న చల్లా నరసింహారెడ్డి

హైదరాబాద్, జూలై 8 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో 35 కార్పొరేషన్ పదవులను ప్రభుత్వం ప్రకటించింది. 34 చైర్మన్, ఒకటి వైస్ చైర్మన్ పదవులకు సీఎస్ శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఏడాది మార్చి 15నే ఉత్తర్వులు విడుదల చేయగా.. ప్రభుత్వం సోమవారం బయటికి ఇచ్చింది. దాదాపు 115 రోజులపాటు జీవోను గుట్టుగా దాచి ఉంచడంపై విమర్శలొస్తున్నాయి. పార్లమెంట్ ఎన్నికల కోడ్ రావడానికి ఒక్క రోజు ముందు కార్పొరేషన్ పదవుల జాబితాను లీక్ చేశారు. అదే రోజున జీవోలు విడుదలైనా.. ఇన్నాళ్లుగా ఎందుకు బహిర్గతం చేయలేదన్న ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. పైగా జూన్ 4తో ఎన్నికల కోడ్ ముగిసింది. ఆ తర్వాత కూడా నెలరోజులకుపైగా గుట్టుగా ఉంచడంపై అనుమానాలు తలెత్తుతున్నాయి. సోమవారం రహదారి అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా మల్‌రెడ్డి రాంరెడ్డి, ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్‌గా అనిల్, సీడ్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఎస్ అన్వేష్‌రెడ్డి, ఫిషరీస్ కోఆపరేటివ్ సొసైటీస్ చైర్మన్‌గా మెట్టు సాయి కుమార్, ఎఫ్ఐడీసీ చైర్మన్‌గా చల్లా నర్సింహారెడ్డి బాధ్యతలు స్వీకరించారు.

పేరు	కార్పొరేషన్
ఎస్ అన్వేశ్ రెడ్డి	సీడ్స్ డెవలప్ మెంట్
జంగా రాఘవరెడ్డి	ఆయిల్ ఫెడ్
మానాల మోహన్ రెడ్డి	కో-ఆపరేటివ్
ఆర్ గుర్నాథ్ రెడ్డి	పోలీస్ హౌసింగ్ డెవలప్ మెంట్
ఎన్ గిరిధర్ రెడ్డి	సెట్విన్
చల్లా నరసింహా రెడ్డి	అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్
కే నరేందర్ రెడ్డి	శాతవాహన అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ
ఈ వెంకట్రామి రెడ్డి	కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ
మల్‌రెడ్డి రాంరెడ్డి	రోడ్డు అభివృద్ధి సంస్థ
పటేల్ రమేశ్ రెడ్డి	టూరిజం డెవలప్ మెంట్
కే శివసేనారెడ్డి	స్పోర్ట్స్ అథారిటీ
అనితా ప్రకాశ్‌రెడ్డి	ట్రేడ్ ప్రమోషన్
టీ నిర్మలాజగ్గారెడ్డి	టీజీఐఐసీ
కాల్వ సుజాత	ఆర్య వైశ్య
ఆర్ నాగేశ్వరరావు	గిడ్డంగుల
ఎన్ సత్యనారాయణ	హస్తకళల అభివృద్ధి
కాసుల బాలరాజు	ఆగ్రోస్
జ్ఞానేశ్వర్ ముదిరాజ్	ముదిరాజ్
మెట్టు సాయికుమార్	ఫిషరీస్
పాదెం వీరయ్య	అటవీ అభివృద్ధి సంస్థ
జనక్ ప్రసాద్	కనీస వేతనాల సలహా మండలి
ఎం విజయబాబు	ఇరిగేషన్ డెవలప్మెంట్
అనిల్ ఈరవత్రి	మినరల్ డెవలప్మెంట్
మన్నె సతీశ్‌కుమార్	టీఎస్‌టీఎస్
బండ్రు శోభారాణి	మహిళా సహకార సంస్థ
ఎం వీరయ్య	విక